# నవంబర్ 2న మ్యాడం అంజయ్య హాల్ లో ఎస్బిఐ ఓబిసి ఉద్యోగుల సమావేశం..

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను భారతీయ స్టేట్ బ్యాంక్ అదర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి రాజు సోమవారం కలిసి దీపావళి పర్వదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు అందజేశారు. అలాగే, ఆయన వచ్చే నెల 2వతేదీన కాచిగూడలోని మ్యాడం అంజయ్య హాలులో (మున్నూరుకాపు మహాసభ భవన్) జరిగే తమ సంఘం సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా రావలసిందిగా ఎంపీ రవిచంద్రను ఆహ్వానించారు

# బీఆర్ఎస్ కు మరో భారీ షాక్..

**జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఆధ్వర్యం లో**

**బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బంటి మరో 200 మంది కాంగ్రెస్ లో చేరిక...**

**పార్టీని వీడుతున్న క్యాడర్...**



**ప్రజావినికిడి, (యూసుఫ్ గూడా):** జూబ్లీ హిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక నేపథ్యంలో భారీ ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ లో చేరుతున్నారు. తాజాగా యాద్గిరి నగర్, రహమత్ నగర్ డివిజన్ లో 200 మంది బిఆర్ఎస్ క్రియాశీల నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బంటి తో పాటు,యాదగిరి నగర్,రహమత్ నగర్ డివిజన్ల నుంచి 200 మంది క్రియాశీల బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్,ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో పార్టీ లో చేరారు. వారిని కాంగ్రెస్ కండవా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా బంటి మాట్లాడుతూ,నవీన్ యాదవ్ నాయకత్వంపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలిపించేందుకు కలిసికట్టుగా పని చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై యామని పేర్కొన్నారు. ఉప ఎన్నికలకు ముందు జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారానికి ఈ భారీ చేరిక గణనీయమైన ప్రోత్సాహకరంగా,దాని అట్టడుగు స్థాయి నెట్వర్క్ను బలోపేతం చేయడానికి వేగాన్ని పెంచడానికి దోహదపడుతుందని భావిస్తున్నారు

# చిన్న శ్రీశైలం యాదవ్ ను కలిసిన మహంకాళి దేవాలయ బోర్డు సభ్యులు దేవీ వరప్రసాద్..



**ప్రజావినికిడి,(యూసఫ్ గూడా):** బీసీ జేఏసీ చైర్మన్ వి. చిన్న శ్రీశైలం యాదవ్ ను మర్యాదపూర్వకంగా సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయ బోర్డు సభ్యులు అలాగే ముషీరాబాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవి వరప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిన్న శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ, భవిష్యత్తులో యువ నాయకులు రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేయడం ఎంతో అవసరమని అన్నారు. సమాజంలో మార్పు తీసుకురావాలంటే యువత ముందుకు రావాలనీ,సేవా తపనను కొనసాగిస్తూ ప్రజల కోసం కృషి చేయాలని దేవి వరప్రసాద్ ను చిన్న శ్రీశైలం యాదవ్ ప్రోత్సహించారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చిన్న శ్రీశైలం యాదవ్ చేస్తున్న సామాజిక ప్రజా సేవలను అభినందించి తమ పూర్తి మద్దతును వరప్రసాద్ ప్రకటించారు.

# ఘనంగా కుమ్మర సంఘం ఆధ్వర్యంలో 4వ నెల అన్నప్రసాద వితరణ



ప్రజావినికిడి,(షాద్ నగర్): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కుమ్మరి సంఘం అధ్యక్షులు నడికూడ శ్రీశైలం తండ్రి,ఎల్లయ్య జ్ఞానేశ్వర్ తండ్రి,కుమ్మరిగూడెం సాయిబాబా తల్లి జ్ఞాపకార్థం ప్రతి అమావాస్య రోజున షాద్ నగర్ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు, ఎంపీడీఓ ఆఫీస్ ముందు గాల శ్రీ మో ల్లమాంబ విగ్రహం వద్ద అన్న దానం నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ఎంతో మంది ఆకలి తో బాధ పడే నిరుపేదలు పాల్గొని వాళ్ళ వాల ఆకలి తీర్చుకోవడం జరుగుతుంది. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి కుమ్మరి సంఘం అధ్యక్షులకి అన్నదాన కార్యక్రమానికి తోడ్పడుతున్న సంఘం నాయకులకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసిన ప్రజలకు షాద్ నగర్ నియోజకవర్గం కుమ్మరి సంఘం తరుపున ధన్యవాదాలు తెలిపారు.

# జవహర్ నగర్ లో భవన కార్మికుల ఆత్మీయ సమ్మేళనం..

**హాజరైన ఎంపీ మల్లు రవి..జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్,కార్పొరేటర్ సిఎన్ రెడ్డి..**





**ప్రజావినికిడి,(యూసఫ్ గూడా):** , జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్గూడా డివిజన్ జవహర్నగర్లో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీ మల్లు రవి శ్రీకాకుళం జిల్లా అరకు మాజీ ఎమ్మెల్యే గంగాధర్ స్వామి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్,రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ

నవీన్ యాదవ్ గెలిచాక మరిచిపోయే రకం కాదనీ నిత్యం ప్రజల వెంట ఉండి ప్రజల సమస్యలు తెలుసుకుని సమస్యను పరిష్కారం చేసే దిశ గా అడుగులు వేసే వ్యక్తి అని ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికుడు ఈ రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముక వంటివారనీ సమస్యలు,భవన కార్మికుల కష్టాలు తమకు తెలుసనీ ప్రతి కార్మిక కుటుంబానికి అండగా ఉంటామని, ప్రతి ఒక్కరికీ లేబర్ కార్డులు అందేలా చూస్తామని,ఇకపై ఎవ్వరూ బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల మోసపూరిత హామీలకు మోసపోవద్దనీ ఎంపీ మల్లు రవి అన్నారు. ప్రజల సంక్షేమం కోరుకునే కాంగ్రెస్ పార్టీనే మీకు భవిష్యత్తుకు భరోసా

రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. భవన కార్మిక సంఘాల వారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు తెలుపుతూ చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు.

# జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో మాగంటి సునీతమ్మ భారీ విజయం ఖాయం..

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.. - అంబేద్కర్ నగర్ లో మాగంటి సునీతమ్మ ప్రచారం..**

**పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి..**





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో మాగంటి సునీతమ్మ భారీ విజయం సాధిస్తారని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రోజు సాయంత్రం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం భాగంగా సోమాజిగూడ డివిజన్ లోని అంబేద్కర్ నగర్ లో నిర్వహించిన ఉపఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మా రెడ్డి,తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, పదేండ్లలో జూబ్లీహిల్స్ లో గోపన్న చేసిన అభివృద్ధి కనిపిస్తుంది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పెద్దవాళ్లతో (దనవంతులతో) బేరసరాల కొరకు పేదవాళ్ళ ఇల్లు కూల్చుతున్నారని,పేదవాళ్ళని నిద్రపోనియడం లేదని వారు ఉండడానికి ఇల్లు లేకుండా హైడ్రో పేరుతో కూలగోడుతూ బతకనివ్వడం లేదని,కాంగ్రెస్ ని ఈ ఎన్నికల్లో ఓడిస్తే,హైడ్రా అనేది పేదవారి వద్దకు దరిచేరదని,మాగంటి సునీతమ్మను గెలిస్తే ప్రభుత్వం కళ్ళు తెరిచి పేదల జోలికి వెళ్ళదని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. ఈ ప్రచారంలో మాజీ కార్పొరేటర్లు శేఖర్,ప్రభుదాస్,దేవేందర్ రెడ్డి నాయకులు అప్పు ఖాన్,ప్రదీప్ చౌదరి,డివిజన్ అధ్యక్షులు భూత్ అధ్యక్షులు,ఇన్చార్జీలు కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకురాలు, ప్రగతి వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకురాలు

## బూర్గుల సుమన పార్థివదేహానికి నివాళులర్పించిన బూర్గుల గ్రామస్తులు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామ మాజీ ఎంపీటీసీ అలాగే సర్పంచ్ బూర్గుల సుమన అనారోగ్యంతో మంగళవారం రోజు ఉదయం హైదరాబాద్ లో కన్నుమూశారు. ఈమె హైదరాబాద్ మొదటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు సోదరుడి కుమార్తె,బూర్గుల నరసింగరావు చెల్లెలు. ఈమె బూర్గుల గ్రామానికి ఒక సారి ఎంపీటీసీ గా అదేవిధంగా సర్పంచ్ గా సేవలందించారు. అంతే కాకుండా ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో తాను టీచర్ గా తన దగ్గర చదువుకున్న ఆ నాటి విద్యార్థుల సహకారం తో బూర్గులలో "ప్రగతి వెల్ఫేర్ అసోసియేషన్" ను స్తాపించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ,నేడు ఈ అసోసియేషన్ అనేక గ్రామాలకు విస్తరించి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుంది.. అంతేకాదు తాను చనిపోయినా తన శరీరం పదిమందికి ఉపయోగ పడాలని హాస్పిటల్ కి దానం చేస్తున్నట్లు వీలునామా రాసుకున్న గొప్ప వ్యక్తి ఆమె లేని లోటు బూర్గుల గ్రామ ప్రజలతో పాటు చుట్టూ పక్కల ప్రజలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బూర్గుల గ్రామస్తులు హైదరాబాదులోని వారి నివాసానికి చేరుకొని నివాళు లర్పించి కన్నీటి వీడ్కోలు పలికరు.

# ఎంబిబిఎస్ విద్యను సద్వినియోగం చేసుకోవాలి

## డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** విదేశాలలో తక్కువ ఖర్చుతో ఎంబిబిఎస్ విద్యను చదివే అవకాశం జీవీకే ఎడ్యుకేషన్ సంస్థ అందించడం ఎంతో అభినందినీయమని ఈ అవకాశాన్ని విద్యార్థినీ,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్ అన్నారు. ఈ మేరకు హైదరాబాద్ అంబర్ పేటలోని ఓ హొటల్లో విదేశాల్లో ఎంబిబిఎస్ చదివి,ఎంసీఏ (మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ) లైసెనింగ్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 200 మంది డాక్టర్లకు జీవీకే ఎడిటెక్ సంస్థ డైరెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ విచ్చేసి పట్టాలను ప్రదానం చేశారు. అనంతరం రామచంద్ర నాయక్ మాట్లాడుతూ, విదేశాలలో తక్కువ ఖర్చుతో ఎంబిబిఎస్ చదివే అవకాశాన్ని యువతకు కల్పిస్తున్న జీవీకే ఎడ్యుటెక్ సంస్థను అభినందించారు. విదేశీ వైద్య కళాశాలతో ఒప్పందాలు కుదుర్చుకొని కేవలం 20 లక్షలకే ఎంబిబిఎస్ పూర్తి చేసే అవకాశం కల్పించడం,తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని కొనియాడారు. ఎంబిబిఎస్ పూర్తి చేసిన డాక్టర్లు రాష్ట్ర ప్రజలకు వైద్య సేవలు అందించాలని, అదేవిధంగా ప్రజా ఆరోగ్య అభివృద్ధికి తోడ్పడాలని అభిలాషించారు. తెలంగాణ యువతను వైద్య,విద్య వైపు ఆసక్తి చూపిస్తున్న డాక్టర్ జి. విద్య కుమార్,కాస్పియన్ యూనివర్సిటీ వైఎస్ డీన్ ను అభినందించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ద్వారకాంత్ రెడ్డి, మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వగలభరణం కృష్ణమోహన్, హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

